సమావేశము - II
వాల్యూము - IV
నెం. 1

వెల : రూ. 4-00
21 నవంబర్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
కార్తీకం - 30)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 01 |
| 2. | వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 02 |
| 3. | 2014-2015 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థనలు | ... | 03 |
| 4. | కోత తీర్మానముల ప్రతిపాదన | ... | 03 |
| 5. | హైదరాబాద్‌లోని కె.బి. ఆర్. పార్కు వద్ద జరిగిన ఫైరింగ్ ఘటనపై 19-11-2014వ తేదీన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వివరణ | ... | 07 |
| 6. | సభా కార్యక్రమము | ... | 07 |
| 7. | ప్రభుత్వ తీర్మానం : హైదరాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ టెర్మినల్‌ను పేరుచేస్తూ ఆ విమానాశ్రయానికి ఎన్.టి. రామారావుగారి పేరు పెట్టడం గురించి. | ... | 11 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (రెండవ సమావేశము - పదమూడవ రోజు)

## శుక్రవారము, నవంబరు 21, 2014

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభా కార్యక్రమము

(సభ ప్రారంభం కాగానే అధికారపక్ష సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి శంషాబాద్ విమానాశ్రయంలోని డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు పేరు పెట్టడాన్ని నిరశిస్తూ అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

(వై.ఎస్.ఆర్.సి.పి సభ్యుడు శ్రీ తాటి వెంకటేశ్వర్లు వారి స్థానంలో నిలబడి "శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కొమరం భీమ్ పేరు పెట్టాలి" అనే ప్లకార్డును సభలో ప్రదర్శించసాగారు)

MR.SPEAKER: Please resume your seats. There are many important questions to be answered. I request the Hon'ble Members to please co-operate. Please resume your seats. మీరు రెయిజ్ చేస్తున్న అంశాన్ని గురించి క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేద్దాం. చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. గౌరవసభ్యులు సమాధానాలు కోరుతున్నారు.

(అంతరాయం)

Please resume your seats. Yes, Jeevan Reddy Garu.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, సీమాంధ్ర ప్రాంత వాస్తవ్యుల ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగానే తెలంగాణ ప్రాంతంలో పెద్దఎత్తున ఉద్యమం చేపట్టబడి చివరికి స్వరాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. స్వరాష్ట్రం ఏర్పడిన తదుపరి కూడా సీమాంధ్ర ప్రాంత వాస్తవ్యులు వారి ఆధిపత్యాన్ని కొనసాగించే విధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి రెండు పేర్లను పెట్టడం సబబుగా లేదు. రన్‌వేలు వేరుగా ఉన్నప్పుడు మాత్రమే రెండు పేర్లు పెట్టడం జరుగుతుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు ఒకే విభాగంలో ఉన్నందున అప్పుడున్న పరిస్థితులలో రాజీవ్‌గాంధీ గారి పేరుతో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా నామకరణం చేశారు. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు గొప్ప నాయకుడే కావచ్చు, వారి గొప్పతనం మీద మాకెలాంటి బేధాభిప్రాయం లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో ఎన్.టి.రామారావు గారు కేవలం సీమాంధ్రకే పరిమితమైన నాయకుడిగా మిగిలిపోయారు. సీమాంధ్రలోని విజయవాడ, వైజాగ్ వంటి నగరాలలో ఎన్.టి.రామారావు గారి పేరు మీద ఎయిర్‌పోర్టు పెడతారా ఇంకొక దానికి పెడతారో వారిని పెట్టుకోమనండి.

రాష్ట్ర విభజన తదుపరి కూడా సీమాంధ్ర ప్రాంత ఆధిపత్యాన్ని కొనసాగించాలనే ప్రయత్నం చేస్తే యావత్ తెలంగాణ ప్రజానీకం తిరుగుబాటు చేయడం జరుగుతుంది. దీనిని ఎట్టి పరిస్థితులలో సహించబోమని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరుతున్నాను. కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తప్పనిసరిగా తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన, సూచన లేకుండా శంషాబాద్ ఎయిపోర్టు పేరును మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ శాసనసభలో ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదింపజేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాను. ఈ అంశాన్ని ఇక్కడే తొలగించకపోతే వారి ఆధిపత్యం ఇంకా ఎక్కువ అవుతుంది కాబట్టి మొదట్లోనే వారి ఆధిపత్య ధోరణిని తుంచివేసే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకునే చర్యలకు యావత్ శాసనసభ వారికి అండగా నిలబడుతుందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: I request the Members to coperate with the Chair.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు(ముఖ్యమంత్రి)ః అధ్యక్షా, ఇది కొంచెం సున్నితమైన అంశం. ఎందుకంటే తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగంగా ఉన్నప్పుడు భాష మీద, యాస మీద అనేకమైన సాంస్కృతికమైన దాడి జరిగిందనే బాధ ఇక్కడి ప్రాంత ప్రజానీకానికి ఉన్నది. ఇప్పుడిప్పుడే స్వయం పాలనలోకి వచ్చి స్వేఛ్ఛా వాయువులు పీల్చుకుంటున్న తెలంగాణ సమాజంలో ప్రశాతంగా ఉండే సమాజంలో ఒక రాయి విసిరినట్లుగా ఉన్నది. చాలా మార్పులు జరుగుతున్నాయి. కాలానికి అనుగుణంగా time is a dynamic situation. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం కూడా ఒక చారిత్రాత్మక పరిణామం. వాస్తవానికి కమ్యూనిస్టు పార్టీలు కొంచెం పిడివాదంగా ఉంటాయి. వారు కూడా గతంలో ఒక పత్రికకు విశాలాంధ్ర అని పేరు పెట్టుకున్నప్పటికీ, విశాలాంధ్ర పేరుకు బదులుగా "మన తెలంగాణ" అనే పేరు మారుస్తున్నామని రెండు రోజుల క్రితమే తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి గౌరవనీయులు చాడా వెంకట్‌రెడ్డి, ఆ పత్రికా సంపాదకులైన సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరెడ్డి గారు, రవీంద్ర కుమార్ గారు వచ్చి నన్ను ఈ శాసనసభ ఆవరణలోనే కలిసి చెప్పారు. పరిస్థితులను బట్టి ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ఇంకా ఆంధ్ర ఆధిపత్యానికి ఆస్కారం ఇవ్వదల్చుకోలేదు, అందువల్ల పత్రిక పేరు మారుస్తున్నామని చెప్పారు. కొంచెం పిడివాదమున్న కమ్యూనిస్టు నాయకులే వారి వైఖరిని మార్చుకొని వారి పత్రిక పేరును మార్చుకున్నారు. తెలంగాణ అస్థిత్వం మీద, తెలంగాణ అస్థిత్వ చిహ్నాల మీద, తెలంగాణ సంస్కృతి మీద దాడి జరిగిందనే భావన తెలంగాణ ప్రజలలో ఉన్నది. మన తెలంగాణ సంస్కృతిని గొప్పగా చూపించుకోవాలనే భావన ఇక్కడి ప్రజలలో ఉన్నది. తెలంగాణలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారి పేర్లను కొన్నింటిని మార్చుకోవాలని ప్రజలు ఆరాటపడుతుంటే, తొందరపాటు పనికిరాదని సంయమనంతో పోతున్నాం.

రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అని హైదరాబాదులో ఉన్నది. రాజీవ్‌గాంధీ గారు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు, దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. శాంతి సైన్యాన్ని అక్కడికి పంపిస్తే ఐ.కె.పి.ఎఫ్ పేరు మీద వారు ఇంటర్నేషనల్ వ్యవహారాలలో పొరుగుదేశం కాబట్టి మన కంట్రోల్, మన పద్ధతి ఉండాలని పంపిస్తే అప్పుడు వారు ప్రధాన మంత్రిగా కూడా లేనప్పటికీ పాశవికంగా హతమారిస్తే అందరం దిగ్భ్రాంతికి గురయ్యాం. అప్పుడు సభ కూడా తీర్మానం చేసింది. శంషాబాద్‌లోని ఎయిర్‌పోర్టు వారి పేరు మీద ఉన్నది. డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు పేరు అని విడదీసి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కాబట్టి ఇక్కడి ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా ఇక్కడి మహనీయుల పేరు పెట్టాలి. తెలంగాణలో మహనీయులు లేరా? కేంద్రం మమ్మల్ని గుర్తించొద్దా? దళిత నాయకుడు భాగిరెడ్డి భార్గవ్ ఉన్నారు, గిరిజన నాయకుడు కొమరం భీమ్ ఉన్నారు, సాయుధ పోరాట వీరుడు రావి నారాయణ రెడ్డి ఉన్నారు, బద్ధం ఎల్లారెడ్డి గారు ఉన్నారు, షేక్ బందయ్య ఉన్నారు. అదీ కాదంటే దేశ స్థాయికి సంబంధించి దక్షిణ భారతదేశం నుంచి ఇద్దరే ఇద్దరున్నారు. దేవెగౌడ గారు ఇంకొకరు మన తెలంగాణ ముద్దుబిడ్డ పి.వి.నరసింహారావు గారున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కావాలంటే పి.వి.నరసింహారావు గారి పేరు కూడా పెట్టుకోవచ్చు. వీరందరినీ కాదని మళ్లీ ఆంధ్ర నాయకుడి పేరును పెట్టడం తెలంగాణను కించపర్చినట్లుగా ఉన్నది. ఇవ్వాళ ఉదయం చాలా మంది ఫోన్ చేసి సంబంధిత విషయం గురించి అడిడితే ఒక పద్ధతి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తామని చెప్పాను. సభ్యుల ఆందోళనలో అర్థమున్నది. తమరు కూడా అవసరమైతే సభను 5 నిమిషాలు వాయిదా వేసి తమరి చేంబర్‌కు అన్ని పార్టీల సభ్యులను పిలిచి మాట్లాడి అందరి అభిప్రాయసాన్ని తీసుకొని ఒక నిర్ధారణకు వద్దాం.

MR.SPEAKER: The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 10.43 for 10 minutes)

12.15 మ. (The House re-assembled at 12.15 Noon with the Hon'ble Speaker in the Chair)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: All the questions are postponed.

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

వాయిదా తీర్మానాలుః

(1) శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ domestic terminal కు పెట్టిన N.T.R. పేరును ఉపసంహరించుకోవాలని కోరుతూ, శ్రీ కె.జానారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

(2) రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య మరియు ప్రభుత్వ రంగ పరిశ్రమలు మూతపడుతున్న పరిస్థితుల గురించి కోరుతూ శ్రీ ఇ. దయాకర్ రావు గారు మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(3) ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షల షెడ్యూల్‌పై నెలకొన్న సందిగ్ధతపై చర్చించుట గురించి కోరుతూ డా.కె. లక్ష్మణ్ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(4) ఉమ్మడి రాష్ట్రంలోని పలు కార్పోరేషన్లను ఇంతవరకు విభజించనందులకు ఎదురవుతున్న పలు సమస్యలను పరిష్కరించుట గురించి కోరుతూ శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(5) రాష్ట్రంలో ఆశావర్కర్లకు కనీస వేతనాలు, వాటి బకాయిల చెల్లింపు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శ్రీ ఇ. దయాకర్ రావు గారు మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

## 2014-2015 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

MR.DEPUTY SPEAKER: Now we will move the Demands.

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR PANCHAYAT RAJ & INFORMATION TECHNOLOGY) (DEPUTIZING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.26,37,20,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs.1246,32,20,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs.239,96,59,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.1,01,89,000/- under Demand No. XL (40) – Public Enterprises."

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR PANCHAYAT RAJ & INFORMATION TECHNOLOGY) (DEPUTIZING THE MINISTER for HOME, PRISONS, FIRE SERVICES, SAINIKWELFARE, LABOUR AND EMPLOYMENT): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.336,91,71,000/- under Demand No. XX (20) – Labour and Employment."

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR PANCHAYAT RAJ & INFORMATION TECHNOLOGY): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.133,55,90,000/- under Demand No. XXXIX (39) – Information Technology and Communications."

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR PANCHAYAT RAJ & INFORMATION TECHNOLOGY) (DEPUTIZING THE MINISTER FOR FOREST AND ENVIRONMENT): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.584,33,35,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

## కోత తీర్మానముల ప్రతిపాదన

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

Dr. G. Chinna Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలింప లేకపోయినందుకు నిరసనగా.

Sri T. Jeevan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలలో కనీస వేతన చట్టం నిబంధనల మేరకు అమలు కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలలో ప్రమాణాల మేరకు ప్రమాదాల నియంత్రణ చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని ప్రకటించనందుకు నిరసనగా.

Sri A. Revanth Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్ర బడ్జెట్‌లో ఎంతో మంది పేద ప్రజల ఘల్ఫ్ దేశాలకు వారి బ్రతుకుతెరువుకై అప్పులు చేసి వెళ్ళిన ఉద్యోగం దొరకక దీన స్థితిలో ఉన్న వారికి ప్రణాళికలో ప్యాకేజ్ గురించి బడ్జెట్‌లో నిధుల గురించి ఏలాంటి ప్రతిపాదన లేనందులకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీల దినసరి వేతనాన్ని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుండి భుక్తి కొరకు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళిన కార్మికులకు తగు భద్రత, రక్షణ కల్పించడంలో విఫలమైనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

అన్నిరంగాలలోని కాంట్రాక్టు కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీగా వున్న ఉద్యోగులను భర్తీ చేయనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

వరంగల్ జిల్లా కమలాపురం మంగేట మండలం, బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిల్ట్) కార్మికుల ఉద్యోగ భద్రత మరియు ఇతర న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ కేంద్రాలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగ కేంద్రాలుగా మిగుల్చుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో యిచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల అర్హత, అనుభవాన్ని పరిగణలోకి తీసుకోని వారి సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

చేనేత కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయనందుకు, చేనేత విధానం రూపొందించి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

కార్మిక సలహా మండలి త్రైపాక్షిక కమిటీలు వేస్తామని హామీ యిచ్చి, వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

చేనేత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పటు చేసి, వారికి కేటాయించిన నిధులు బోర్డు ద్వారా ఖర్చు చేయాలని చేనేత కార్మికుల సంక్షేమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలో కార్మిక సమస్యల పరిష్కారానికి, కనీస వేతనాల అడ్వయిజరీ బోర్డు, యితర త్రైపాక్షిక కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 336,91,71,000/- for Labour and Employment Rs.100/-.

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, కార్మికులకు కనీస వేతనాల చెల్లించకుండా పి. ఎఫ్., ఇ.ఎస్.ఐ. యివ్వకుండా పనిచేయించుకుంటున్న వైఖరికి నిరసనగా.

## DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

Dr. G. Chinna Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 26,37,20,000/- for Administration of Religious Endowments Rs.100/-.

రాష్ట్రంలోని అనేక పురాతన మరియు చిన్న దేవాలయాల పరిరక్షణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,37,20,000/- for Administration of Religious Endowments Rs.100/-.

రాష్ట్రంలోని పలు దేవాలయాలకు చెందిన భూములు, ఆస్థుల అన్యాక్రాంతం కాకుండా కాపాడలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,37,20,000/- for Administration of Religious Endowments Rs.100/-.

రాష్ట్రంలో అనేక దేవాలయాలలో దూప, దీప నైవేద్యాలను సక్రమంగా అమలు పరచనందుకు నిరసనగా.

Sri A. Revanth Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 26,37,20,000/- for Administration of Religious Endowments Rs.100/-.

రాష్ట్రంలో దేవాలయాలను పునరుద్ధరించుటకు సరిపడ నిధులు బడ్జెట్‌లో కేటాయించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,37,20,000/- for Administration of Religious Endowments Rs.100/-.

రాష్ట్రంలో వచ్చే గోదావరి పుష్కరాలకు సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

## DEMAND NO. XXIX - FOREST SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

Sri T. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 584,33,35,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-.

పారిశ్రామిక కాలుష్యం కారణంగా కాలుష్యం బారిన పడుతున్న పలు చెరువులు, కాలువలను కాపాడటంలో వైఫల్యం చెందుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 584,33,35,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా అడవులలో చెట్ల నరికివేతను అరికట్టడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs. 584,33,35,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-.

ఐ.టి.డి.ఎ.లకు నిధులు కేటాయించి, మండల స్థాయిలో మార్కెట్ కేంద్రాలు ఏర్పాటు చేసి జి.సి.సి. ద్వారా అటవీ ఉత్పత్తులను సేకరించి, మద్ధతు ధర చెల్లించాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 584,33,35,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-.

ఏజెన్సీ ఏరియాలో గిరిజనులు చాలా కాలంగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు యివ్వాలని, వారిపై బనాయించిన కేసులు ఎత్తివేయాలని, అటవీ హక్కుల చట్ట ప్రకారం మిగిలివున్న 10 లక్షల ఎకరాల భూములను వెంటనే పంపిణీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 584,33,35,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-.

పోడు సాగుదారులపై నిర్భందం ఆపి, ఎఫ్. ఎ.సి. కమిటీ ద్వారా ధరఖాస్తులు స్వీకరించి అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల చొప్పున భూమి యివ్వాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVI - INDUSTRIES AND COMMERCE

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs. 1246,32,20,000/- for Industries and Commerce Rs.100/-.

రాష్ట్రంలోని కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌళిక సదుపాయాల వృద్ధిలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I move:

To reduce the allotment of Rs. 1246,32,20,000/- for Industries and Commerce Rs.100/-.

ఖమ్మం జిల్లాలోని బయ్యారం దగ్గర ఉక్కు కర్మాగారం నెలకొల్పే విధానంపై ఏలాంటి ప్రతిపాదన నిధులు లేని కారణంగా నిరసనగా.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

Sri T. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 239,96,59,000/- for Tourism, Art and Culture Rs.100/-.

రాష్ట్రంలో పలు నదీ పరివాహక ప్రదేశాలను టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs. 239,96,59,000/- for Tourism, Art and Culture Rs.100/-.

పరిపాలనకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలలోను, జి.వో.లలోను తెలంగాణా మాండలీకాలను విస్మరిస్తున్నందుకు నిరసనగా.

Sri A. Revanth Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 239,96,59,000/- for Tourism, Art and Culture Rs.100/-.

రాష్ట్రంలో అమరవీరుల స్థూప నిర్మాణానికి బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs. 239,96,59,000/- for Tourism, Art and Culture Rs.100/-.

హైదరాబాద్ నగరంలో పర్యాటక భవన్‌ను లీజుకు తీసుకున్న క్షత్రీయ హోటల్‌వారు లీజు డబ్బులను వసూలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 239,96,59,000/- for Tourism, Art and Culture Rs.100/-.

నల్గొండ జిల్లాలో దేవరకొండను జిల్లా పర్యాటక కేంద్రంగా గుర్తించి అభివృద్ధి చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 239,96,59,000/- for Tourism, Art and Culture Rs.100/-.

పర్యాటక రంగంలో కంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs. 239,96,59,000/- for Tourism, Art and Culture Rs.100/-.

గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రావలసిన 170 కోట్లు ఎరియర్స్ వెంటనే యివ్వాలని కోరుతున్నా ఇప్పటివరకు యివ్వనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIX - INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS

Sri T. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 133,55,90,000/- for Information Technology and Communications Rs.100/-.

రాష్ట్రంలో అనేక గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని కల్పించలేకపోతున్నందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs. 133,55,90,000/- for Information Technology and Communications Rs.100/-.

నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలంలో లింగోజీ గూడెం, ఆరే గూడెంలో పరిశ్రమల కాలుష్యం అరికట్టనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs. 133,55,90,000/- for Information Technology and Communications Rs.100/-.

రాష్ట్రంలో ఉన్న మీ సేవ సెంటర్స్‌లో ప్రభుత్వం నిర్ణయించిన రుసుం కంటే, అదనంగా ప్రజల వద్ద రుసుం వసూలు చేస్తున్న మీసేవ సెంటర్స్‌పై ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

MR. SPEAKER: Demands moved. Cut Motion Nos. 367 to 405 deemed to have been moved.

## హైదరాబాద్‌లోని కె.బి.ఆర్. పార్కు వద్ద జరిగిన ఫైరింగ్ ఘటనపై 19-11-2014వ తేదీన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వివరణ

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, తేదీ 19-11-2014 న బంజారాహిల్స్ పార్కు వద్ద జరిగిన కాల్పులు గురించి గౌరవసభలో, అదే రోజు నేను ప్రకటన చేశాను. ఆ ఘటనలోఒక ఆగంతకుడు AK రైఫిల్‌తో అరవిందో ఫార్మసి యజమాని అయిన నిత్యానంద రెడ్డి గారిని డబ్బు డిమాండు చేసినప్పుడు కాల్పులు జరిగాయి. ఈ ఘటనపై, బంజారాహిల్ పోలీసులు 307, 364/A, 511 IPC సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటలలో నిందితున్ని పోలీసులు గుర్తించారు. ఘటనను పోలీసులు మరియు ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకున్నది. వెంటనే నిందితుడిని పట్టుకోవడానికి అన్ని చర్యలు తీసుకున్నది. నిందితుడిని గుర్తించి 24 గంటల్లో కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి పేరు ఒబులేషు, కడప జిల్లా పోరుమామిళ్ల గ్రామంగా గుర్తించారు. రెండవ బెటాలియన్‌లో 1998 లో కానిస్టేబుల్‌గా నియామకం అయ్యారు. 2002 నుంచి 2014 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. ఆ సమయంలో AK 47 చోరి జరిగినట్లు తెలిసింది. ఆధారాలు సిసి టివి ఫూటేజ్‌ద్వారా లభించింది. దీని ద్వారా నిందితున్ని గుర్తించారు. హైదరాబాదులో కట్టుదిట్టమైన శాంతిభద్రలు భాగంగా నగరం అంతటా సిసి టివిలు ఏర్పాటు చేయడం, ప్రణాళికలు తయారు చేసి కావలసిన నిధులను మంజూరు చేయడం జరిగింది. ఇలాంటి ఎన్నో కేసులను ఛేదించడం జరిగింది. హైదరాబాదు నగరంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్యక్రమంలో ప్రజా భద్రతల చట్టంలో ప్రజలను కూడా భాగస్వాములుగా కావాలని కోరుతున్నాము. సిసి టివి ద్వారా సమాచారాన్ని వినియోగించుకుని హైదరాబాదు అంతర్జాతీయ కమాండెంట్సు వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాము. 150 కోట్లతో అంతర్జాతీయ పోలీసు వ్యవస్థను , భవనాల నిర్మాణాన్ని, పునాదిని వేయడం జరిగింది. నిందితునికి శిక్షపడే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఈ సందర్భంగా హైదరాబాదు మహానగరంలోశాంతి భద్రతలను పరిరక్షించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. పారిశ్రామిక వేత్తలకు, ఉద్యోగులకు ఇతరులకు , ప్రజలకు అందరికి తెలియచేస్తున్నాను. రికార్డు సమయంలో ఈ కేసును ఛేదించిన పోలీసులకు అభినందిస్తున్నాను.

MR. SPEAKER:- Now resolution by the Chief Minister.

(అంతరాయం)

## సభా కార్యక్రమము

శ్రీ ఇ. దయాకరరావు (పాలకుర్తి):- స్పీకర్ సార్, ఉదయం వాయిదా తీర్మానాన్ని తీసుకున్నారు. ఇక్కడ నుంచి మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు రిప్లయి ఇచ్చారు.. ఫ్లోర్ లీడర్సును మాట్లాడాలని కూడా అడిగారు . మేము కూడా మాట్లాడుతున్నాము. వినండి? మేము రెక్వెస్టు చేస్తున్నాము. వాయిదా తీర్మానాన్ని పెట్టారు. దేని మీద తీర్మానం పెట్టారు? మాకు ఇన్‌ఫర్‌మేషన్ ఇప్పుడు వచ్చింది. ఒకటే కోరుచున్నాను.. NTR గారి పేరు పెట్టండి? ఇంతకు ముందు వున్న దానిని తీసివేశారు..

(అంతరాయం)

మా అభిప్రాయం చెప్పనీయండి? ముఖ్యమంత్రిగారు మేము లేస్తే ఇర్రిటేట్ అవుతున్నారు. కోపానికి వస్తున్నారు. మమ్మల్ని మాట్లాడనీయకుంటె, మీరు ఏమి అనరు. అడ్డు పడుతున్నారు. తెలంగాణా వారి పేరు, ప్రముఖులైన వారి పేరు పెట్టాలి. ఆ హింగ్ ఇచ్చింది తెలుగు దేశం పార్టీనే.

(అంతరాయం)

ఢిల్లీలో పెట్టాలని మ నాయకులు ప్రధాన మంత్రిగారికి లెటరు వ్రాశారు. మీరు వ్రాశారా? పివి నర్సింహారావుగారి పేరును యునానిమస్‌గా సూచించింది తెలుగుదేశం పార్టీనే. ఆయనను గౌరవించింది తెలుగు దేశం పార్టీనే.

శ్రీ కె . చంద్రశేఖరరావు :- మీరు వ్రాశారా అంటె, మేము వ్రాశాము, రికార్డు వుంది. అప్పుడు అవమానం జరిగిందని భాద, ఇప్పుడు ఢిల్లిలో , రాష్ట్రముద్దు బిడ్డకు స్థలం ఇవ్వాలని వ్రాశాము. అది రికార్డులో పోతుంది. ఆరోపణ ఎందుకు? మీరుచెప్పదలచుకున్నది చెప్పండి? కాని, బట్ట కాల్చి మీద వడేయడం మంచిది కాదు. మేము ఆల్‌రెడి వ్రాశాము.

శ్రీ ఇ. దయాకరరావు:- నేను మాట్లాడుతుంటె, మీ సభ్యులు హేళన చేస్తున్నారు. అది కంట్రోలు చేయండి?

శ్రీ కె.చంద్రశేఖరరావు:- మీ సభ్యులు గొడవ చేస్తున్నారని అంటున్నారు. వారు ఏమంటున్నారు? తమరు సభను ఎడ్జరన్

చేశారు . అన్ని పార్టీలను పిలిచారు. మేము వచ్చాము. అందరు వచ్చారు. మమ్మల్ని మాట్లాడనిస్తారంటె ఎట్లా?

శ్రీ ఇ. దయాకరరావు:- మేము , ఫ్లోర్ లీడర్స్ అందరం వచ్చాము . మమ్మల్ని మాట్లాడనీయలేదు, వాయిస్ వినిపించలేకపోయారు. దానికి, మీ దగ్గరికి రాలేకపోయాము. గౌరవం వుంది. తరువాత వచ్చి మీతో కలిసాము. ఎందుకు రాలేదో వివరణ ఇచ్చాము. నర్సింహారావుగారి విషయంలో, మా పార్టీ నాయకులు వ్రాశారని చెప్పాము . అదికూడా మీకు ఇబ్బందా? నర్సింహారావు గురించి అక్కడ ఢిల్లీలో ఘాట్ పెట్టాలని మానాయకుడు చంద్రబాబునాయుడు గారు వ్రాశారు. మా నాయకులు పట్టుపడుతున్నారు. డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకి గతంలో NTR పేరువుంది. కంటిన్యూ చేయడానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. చాలా హ్యాపీ, ఇంటర్‌నేషనల్ ఏయిర్‌పోర్టు వుంది. ఎన్‌టిఆర్ మీకు అన్నం పెట్టి, మంత్రి పదవి ఇచ్చారు. స్పీకరుగారు, స్టేట్‌మెంటు చూడండి? ఎన్‌టిఆర్ గారు 610 జీవో తెచ్చారు. తెలంగాణాలో చైతన్యం తెచ్చారు. రాజీవ్‌గాంధి గారు మాకు వ్యతిరేకంకాదు. ఇంటర్‌నేషనల్ ఏర్‌పోర్టు వేరేస్టేట్సు ఉన్న తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో ఏరుపోర్టులకు వారి ప్రముఖ నాయకుల పేర్లు పెట్టుకున్నారు. ఇంటర్‌నేషనల్ ఏర్‌పోర్టుకు నర్సింహారావుగారి పేరును పెట్టి తీర్మానం పంపిస్తే మాకు అభ్యంతరం లేదు. సపోర్టు చేస్తాము. ఎక్కడికి రమ్మంటె అక్కడికి వస్తాము. దయచేసి, దీనిని రాద్ధాంతం చేయవద్దు. ఎన్‌టిఆర్. మాకు, అందరికి, పేదలకు దేవుడులాంటి వారు . అటువంటి వ్యక్తి, మండల వ్యవస్థను ఏర్పాటు చేశారు. పట్వారి వ్యస్థను రద్దుచేశారు. రాజకీయాలలో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలను గుర్తించిన మహనీయుని పేరు పెట్టారు. నర్సింహారావుగారిపేరు పెట్టండి. రాజీవ్‌గాంధిగారి పేరు తీసేసి నర్సింహారావుగారి పెట్టండి? యునానిమస్‌గా తీర్మానంచేసి పంపిద్దాము.

12.30 మ. డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, సభాపతి అన్న, స్పీకర్‌ఛైర్ అన్న మాకు అపారమైన గౌరవం ఉంది, ఖచ్చితంగా అదేవిధంగా నడుచుకుంటున్నాము. ప్రశ్నోత్తరాల సమయం వృధా కావద్దు, ప్రశ్నోత్తరాల అంశం తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని ఇవ్వాలి, ఆ దిశగానే సభ నడుస్తున్నది. ప్రశ్నోత్తరాల సమయంలోనే అందరం కూడా చాలా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. కానీ ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయం **మీరు** ప్రారంభించగానే అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మీద మొదటిసారి పూర్తిగా మాట్లాడానికి జీవన్‌రెడ్డిగారికి మైక్ ద్వారా అవకాశం ఇచ్చారు. దాని మీద చర్చ ప్రారంభించారు, ముఖ్యమంత్రి కూడా స్పందించారు. ఇంతవరకు ప్రజాసమస్యల మీద ఎన్నో అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పటికి మీ ద్వారానే తప్ప ఏ అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద సభ్యులకు మాట్లాడే సమయం ఇవ్వలేదు. గతంలో కూడా మేము శాసనసభలో ఉన్నాం. జాతీయ స్థాయిలో మా పార్టీ ప్రభుత్వంలో ఉన్నది. గతంలో ఇద్దరు సభ్యులున్న సిపిఎమ్ పార్టీకి కూడా అన్ని అంశాలపైన మాట్లాడే అవకాశం ఇచ్చారు. మేము మంచి సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తాము కానీ ఎటువంటి వ్యక్తిగత విమర్శలు చేయం, కానీ మకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మా గొంతు నొక్కే ప్రయత్నం చేసే సమయంలోనే మేము సమయం ఇవ్వాలని కోరుతాము. ఈ రోజు అధికార పార్టీ సభ సజావుగా జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేసింది కానీ, సభసజావుగా జరిగేలా చూసే బాధ్యత అధికార పార్టీకి ఉంది. అధికార, ప్రతిపక్షపార్టీకి సంబంధించిన అంశాలు వచ్చినప్పుడు ఇద్దరు రాజీపడి చర్చ పెట్టుకుందాం అనుకుంటే మాలాంటి వాళ్ల ఆలోచనలు కూడా తీసుకోవాలి, ప్రభుత్వం ఏం తీర్మానం పెడుతుందో పెట్టమనండి, మా పార్టీ నుండి కూడా అభిప్రాయాలు చెబుతాం, ప్రజాసంబంధిత అంశాలపైన చర్చ పెట్టినప్పుడు మాకు అవకాశం ఇవ్వాలని తమరిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta ): Sir, firstly two notes have been given and one is about the resolution and the other is statement. Yesterday, Urdu was ignored and today English is also ignored. I do not know what to say because I am unable to read Telugu. Telugu is our State language and I respect that language. I want the language …

جناب کے چندر شیکھر راؤ (Sri K.Chandrasekhara Rao): اکبر صاحب! میں نے آپ کو اسپیکر صاحب کے چیمبر میں بتایا کہ خاص طور پر یہ resolution کا circulate کیا جا رہا ہے وہ ابھی کا ابھی اردو میں نہیں آسکا ہے میں نے آپ کو بتایا تھا۔

جناب اکبر الدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! میں اردو کے لئے نہیں بول رہا ہوں۔ میں آپ کا احترام آپ کا لحاظ کرتے ہوئے، کیونکہ آپ نے پہلے ہی بولا تھا، آپ کی عزت کرتے ہوئے اردو کے تعلق سے نہیں بول رہا ہوں۔ میں انگریزی کے بارے میں بول رہا ہوں کہ کیا آپ اس کو English میں بھی نہیں دے سکتے؟ میں سمجھ رہا تھا کہ English میں مجھے مل جائے گا وہ بھی نہیں ملا صاحب۔ میں وہی کہہ رہا تھا۔

Thank you, Sir, I got the resolution in English. To continue with this subject which has been raised by my learned friend what I want to say is that my learned friend, Mr. Dayakar Rao spoke about the great leader of Telugu speaking people ie., the late N.T. Rama Rao. He spoke many things about the late NTR as to what he did about G.O 610 and other things. One thing which he has forgotten is why and how did the late leader die. Why did he die? Who are the people responsible for his death? I am really astonished to see that the people responsible for the death of the late leader are now projecting themselves as the protectors of the legacy of the late N.T. Rama Rao. It is really very sad. Technically whenever a name is changed it is considered or it is changed only after receiving a requisition from the State Government. I do not know and that is why I would like the Hon'ble Chief Minister to please clarify whether any intimation has been received from Government of India or did the Government of India ask the State Government to give their suggestion and advice in this regard. On the other hand, if it has not been received it is very wrong and also I want to go on record and say though my learned friends might feel that I am deviating from the topic the fact is that the land on which the Rajiv Gandhi International Airport, Hyderabad is constructed belongs to Wakf and it is Hazarat Baba Sharufuddin Pahad land on which the Airport was constructed. I think the Hon'ble Chief Minister would read out the resolution and then again if we get opportunity I would be able to speak on it or the Hon'ble Speaker wants to say our view we will say. As far as our Party, the AIMIM is concerned I think what we need to tell the Government of India is that the present name should be continued and if the Government of India wants to change please let the State Government has its say and the State Government after due consultation with all political parties can give their view. Is the State Government agreeing for a change or not? If they agree the State Government can give a panel of names to the Government of India and from that any name can be selected by the Government of India. I think this is a reasonable demand. I want to say that these are not Government schemes. Another thing is whenever any party comes into power can they change names? Because this is International Airport I think the Government of India needs to take the State Government into confidence. I raise my strong objection and I protest that the Government of India has taken a decision without consulting the State Government. The Government of India needs to consult the State Government and take the State Government into confidence. I thank you very much for giving me this opportunity.

( మాట్లాడటానికి ఒక అవకాశం ఇవ్వాలని కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం)

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, కొత్త రాష్ట్రం వచ్చిందని మనం, రాష్ట్ర ప్రజలందరు చాలా సంతోషంగా ఉన్నారు. బిఏసిలో రాజకీయ పక్షాలు అన్ని కలిసి సభ సజావుగా జరగాలని నిర్ణయించుకున్నాం కానీ, ప్రక్కన ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రులు కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడం సమంజసం కాదు. గత నాలుగైదు రోజుల నుంచి సభ సక్రమంగా జరగకుండా చేయడం, ఏ ఒక్క సమస్య మీద మాట్లడనీయకపోవడం చాలా బాధాకరం.

ఈ రోజు తెలంగాణా రాష్ట్రంలో శంషాబాద్ విమానాశ్రయం ఉంది, దానికి వేరే కొత్తపేరు పెట్టవలసిన అవసరం లేదు. ఆ రోజు పేరుపెట్టిన మహానుభావులు రాజకీయాలకు అతీతంగా రాజీవ్ గాంధీ పేరు పెట్టడం జరిగింది. దాని పేరు ఇప్పుడు మార్చవలసిన అవసరం లేదు. ఆంధ్రలో ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నది, అక్కడ కొత్తగా ఎయిర్ పోర్టులు కట్టుకోమనండి, కొత్త ప్రాజెక్టులు కట్టుకోమనండి, కొత్త బస్టాపులు కట్టుకోమనండి వారికి వాళ్ల ఇష్టమున్న పేర్లు పెట్టుకోమనండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ రోజు తెలంగాణాలో అధికారంలో ఉన్న తెలంగాణా ప్రభుత్వ అభిప్రాయంను కూడా ఖచ్చితంగా అడగి ఉంటే బావుండేది, వైఎస్ఆర్ పార్టి తరపున మా పార్టి అభిప్రాయం ప్రకారం కొత్త పేరు పెట్టలనుకున్నప్పుడు తెలంగాణా ప్రభుత్వ అభిప్రాయాన్ని కూడా ఖచ్చితంగా అడిగి ఉంటే బాగుండేది. కానీ ఎవరో ప్రక్కనున్న ప్రభుత్వం వారు అడగగానే దానికి పర్మిషన్ ఇచ్చారనే విషయాన్ని పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో

చూస్తున్నాం. ఇది చాలా విచారకరం. ఒకవేళ పేరు మార్చాల్సి వస్తే, ఈ రోజు ముఖ్యమంత్రిగారు కూడా 4పేర్లు ప్రస్తావించారు. ఆ నాలుగు పేర్లలో గిరిజన పోరాట యోధుడైన కొమరం భీం పేరు పెట్టాలని సూచిస్తున్నాను. గతంలో ఈ పక్షంలో, ఆ పక్షంలో ఉన్నవాళ్లు చాలా పేర్లు మార్చడం జరిగింది, జిల్లాలకు కూడా మహానుభావుల పేర్లు పెట్టారు. ఒక్క గిరిజన యోధుడి పేరూ పెట్టలేదు. మనందరం కూడా ఎన్నికల సమయంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటి గురించి మాట్లాడుతాం. ఈ రోజు అన్ని రాజకీయ పక్షాలు కూడా ముందుకు వచ్చి కొమరంభీం పేరు పెట్టడానికి ఏకగ్రీవ తీర్మానాన్ని చేయాలని తమరిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయం దాదాపైన సమయంలోనే వాయిదా తీర్మానం అంశం ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన అంశం చర్చకు వచ్చింది, అందరికి అవకాశం ఇస్తే బాగుండేది, ఈ రోజు ముఖ్యమంత్రి గారిచ్చే తీర్మానం మీద మేమందరం కూడా ఆలోచించి పరిశీలించాల్సి ఉంది. ఈ రోజు తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది, అక్కడ ఆ రాష్ట్రం ఏర్పడింది. మా సిపిఎమ్ పార్టి కూడా ఒక జాతీయ పార్టి, రాజకీయలలో కీలక పాత్ర వహించిన పార్టి. మా మహనీయుడు పుచ్చపల్లి సుందరయ్య గారు స్థాపించిన ప్రజాశక్తి పత్రిక ఇప్పుడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే పత్రికను ఇప్పుడు తెలంగాణాలో నవతెలంగాణా పత్రిక అనే పేరుతో ప్రారంభించబోతున్నాము. ఇక్కడి ప్రజల ఆలోచనలకు, మనోభావాలకు అణుగుణంగ ఉంటుంది. 1952లోనే సుందరయ్య గారు సైకిల్ మీద పార్లమెంట్‌కు వెళ్లారు. దేశ రాజకీయాల్లో ప్రతిపక్ష మార్క్సిస్టు పార్టీ నాయకుడిగా ఉన్నారు, రాష్ట్రంలో అనేక మంది పెద్దలు చెన్నరెడ్డిగారు, సంజీవరెడ్డిగారు, వెంగళరావుగార్లు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి నాయకుడు. కొత్తగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రంలో నవతెలంగాణ అనే కొత్త పత్రికను ప్రారభించబోతున్నాము.

12.45 మ. దానికి ముఖ్యమంత్రి గారితో సహా అన్ని పక్షాల నాయకులను కూడా పిలిచి లాంఛనంగా పెట్టి ఈ ప్రాంతంలో ఉండే ప్రజల మనోభావాలకు అనుగుణంగా చేసేందుకు వేం ఆలోచిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో దొరలకు, భూస్వాములకు, తెల్ల దొరలకు వ్యతిరేకంగా "దున్నే వాడికే భూమి" అని "జై జమీన్" నినాదంతో పోరాడిన వీరయోధులు కొమరంభీమ్. ఆదివాసీలు, గిరిజనులకే పేరుతెచ్చిన మహా నాయకుడు కొమరం భీమ్ కాబట్టివారి పేరు పెట్టాలన్నారు. కానీ అవన్నీ వద్దు. ప్రభుత్వం ఏం ప్రతిపాదన చేస్తే దాని గురించి మనం ఆలోచిద్దాం. ఒకవేళ నిజంగా కొత్త పేరు పెట్టాల్సి వస్తే కొమరంభీమ్ గారి పేరు పెట్టాలి. ఎందుకంటే గిరిజనులెవరూ ఢిల్లీకి వెళ్లరు. కనీసం విమానాశ్రయంలో విమానం ఎక్కేటప్పుడైనా ఒక ఆదివాసీ పేరును మన కోసం, మన భూమి కోసం, మన ప్రాంతం కోసం, మన విముక్తి కోసం పోరాడిన వ్యక్తి కాబట్టి శంషాబాద్ విమానాశ్రయానికి కొమరంభీమ్ పేరు పడితే విమానం ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు కొమరంభీమ్ గారి చిత్రపటాన్ని చూసి స్మరించుకోవడానికి అవకాశముంటుంది కాబట్టి ప్రభుత్వం ఆలోచించి చేయాలి. సి.పి.యం పార్టీ ఒక జాతీయ పార్టీ. నిన్నటి వరకు మూడు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న విషయం తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ)ః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మనందరం కూడా ఈ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఏ విధమైన అవకాశాలున్నాయో వాటన్నింటి గురించి చర్చించి ముందుకు పోయే దశలో నిన్నటి రోజున కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఈరోజు ఈ శాసనసభలో సంబంధిత అంశంపై చర్చ జరుగుతున్నది. శంషాబాద్‌లో ఉన్న రాజీవ్ గాంధీ జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఈరోజు మనందరం చర్చించుకుంటున్నాం. ఎన్.టి.రామారావు గారు మంచి నటుడు, ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా మనందరం వారిని గౌరవించాల్సిన అవసరమున్నది. అయితే సమైఖ్య రాష్ట్రంలో ఉన్నప్పుడు రాజీవ్ గాంధీ జాతీయ విమానాశ్రయం అని పేరు పెట్టినప్పుడు డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టి ఉంటే ఎవరికీ అభ్యంతరం ఉండేది కాదు. అయిదు మాసాల క్రితం ఏర్పడిన మన తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో అనేక సమస్యలున్న ఈ సందర్భంలో అగ్గికి ఆజ్యం పోస్తున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం ఎన్.టి.రామారావు గారి పేరు పెడతామని ప్రకటన చేయడం ఇప్పుడున్న పరిస్థితులలో ఇది సరైంది కాదు. అందులోనూ మన తెలంగాణ రాష్ట్రప్రభుత్వాన్ని కనీసం పరిగణనలోనికి తీసుకోకుండా పేరును ఖరారు చేయడం సి.పి.ఐ పార్టీగా మేం కూడా అభ్యంతరం చెబుతున్నాం. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక ఉద్యమాలు నడిపిన ముఖ్యమంత్రి గారు ముందుగా మాట్లాడుతూ చాలా మంచి విషయాలు చెప్పారు. ఆనాడు తెలంగాణ రైతాంగం

సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ఆత్మబలిదానం తరువాత పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసేందుకు నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి గారు గానీ మగ్దూం మొయినుద్దీన్‌గానీ బద్దం ఎల్లారెడ్డి గారు గానీ తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ గారు గానీ దొడ్డి కొమురయ్య గారు గానీ చరిత్ర కలిగిన ఎందరో మహానుభావులు ఈ తెలంగాణ గడ్డ మీద ఉన్నప్పుడు ఈ మహానుభావుల పేర్లు పెట్టకుండా ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం బాధాకరం. రానున్న రోజులలో నిజంగా డొమెస్టిక్ టెర్మినల్‌కు పేరు మార్చాల్సి వస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి, వారిచ్చే సలహాలు, సూచనలను పాటించి తెలంగాణలో అనేక ఉద్యమాలు చేసిన మహానుభావులు ఉన్నారు కాబట్టి వారి పేర్ల గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది తప్ప పక్క రాష్ట్రం సూచించిన విధంగా వారి పేరు పెట్టడం సరైంది కాదు.

ఇప్పుడున్న పరిస్థితులలో చాలా ఇబ్బందులున్నాయి. ఈరోజు ఉదయం మీకు వాయిదా తీర్మానం ఇచ్చాము. అనేక కార్పోరేషన్‌లు సమైక్య రాష్ట్రం నుంచి విడిపోనందున అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్.టి.సికి సంబంధించి వాళ్లసంక్షేమ నిధులు ఇప్పటికే విజయవాడకు వెళ్లిపోతే ఈ మధ్యకాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని తిరిగి తీసుకురావడం జరిగింది. ఆర్.టి.సి ఉద్యోగులకు డిసెంబర్,1వ తారీఖున చెల్లించే జీతభత్యాలను కూడా వారికి చెల్లించలేని పరిస్థితులలో ఉన్నారు. కరెంటు సమస్య ఇంకొక రకంగా ఉన్నది. రెండు రాష్ట్రాల మధ్యన అనేక వివాదాలు చోటు చేసుకొన్న సమయంలో అగ్గికి ఆజ్యం పోసినట్లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మరొక్కసారి పునఃపరిశీలించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, resoslution by the Hon'ble Chief Minister.

శ్రీ కె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, విషయమేమిటంటే డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టడాన్ని తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారి పేర్లు ఉన్నాయి కాబట్టి వాటిని తొలగించాలని పెద్దఎత్తున డిమాండ్ ఉన్నది. సి.పి.ఐ పార్టీకిచెందిన వారి పత్రికకు ఉన్న విశాలాంధ్ర పేరును మార్చుకొని మన తెలంగాణ అనే పేరు మార్చుకుంటున్నారు. సున్నం రాజయ్య గారు చెప్పినట్లుగా సుందరయ్య గారి వంటి మహానుభావులు స్థాపించిన దానికి కూడా పేరు మార్చుకొని తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా నవ తెలంగాణ అనే పేరు పెడుతున్నామని చెప్పారు. ఇది తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్న కొత్త ఒరవడి. ఈ సందర్భంలో అనుకోకుండా ఉన్న పళంగా శంషాబాద్ జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్.టి.రామారావు గారి పేరు పెడుతున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని నేను కూడా వార్తల ద్వారా తెలుసుకున్నాను. ఇక్కడ చర్చ ఎన్.టి.రామారావు గారి గురించి కాదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఒక ఎయిర్‌పోర్టుకు పక్క రాష్ట్రం వాళ్ల పేర్లు ఎందుకు పెడుతున్నారు. ఒకవేళ నిజంగా పేరు పెట్టాల్సి వస్తే తెలంగాణ ప్రాంతానికి చెందిన మహానుభావుల పేరు పెడితే బాగుండేది. ఇప్పుడున్న పేరు కూడా మాజీ ప్రధానమంత్రి గారి పేరే ఉన్నది. వారు కూడా దేశం గురించి పని చేశారు. దేశం గురించి పని చేసే ప్రాసెస్‌లోనే హత్యకు గురయ్యారు. అందువల్లనే ఆలోచించి విమానాశ్రయానికి వారి పేరు పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు ఎయిర్‌పోర్టులు ఉన్నాయి కాబట్టి వాటికి ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టుకుంటే బాగుంటుందనే ఉద్దేశంతో సభ్యులం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని తీసుకున్న నిర్ణయం ప్రకారం శంషాబాద్ విమానాశ్రయానికి ఉన్న పేరు ఉన్నట్లుగానైనా ఉంచండి లేదంటే తెలంగాణ ప్రాంతానికి చెందిన మహానుభావుల పేరు పెట్టమని ఈ సభ ద్వారా తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

### ప్రభుత్వ తీర్మానం
### హైదారాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ టెర్మినల్‌ను వేరుచేస్తూ ఆ విమానాశ్రయానికి ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టడం గురించి

SRI K. CHANDRASEKHAR RAO: Speaker sir, I beg to move :

"హైదారాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ టెర్మినల్‌ను వేరుచేస్తూ ఆ విమానాశ్రయానికి ఎన్.టి.రామారావు గారి పేరు పెట్టడంపై తెలంగాణ శాసనసభ విచారాన్ని వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ముందు ఈ ప్రతిపాదన వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వంతో కనీసం సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడం పట్ల ఈ శాసనసభ అభ్యంతరాన్ని వ్యక్తపరుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం

తవం నిర్ణయాన్ని మార్చుకొని యథాతథ స్థితిని కొనసాగించాల్సిందిగా కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ శాసనసభ తీర్మానిస్తున్నది ".

(చప్పట్లు)

MR. SPEAKER: Resolution moved. Now, discussion on the Resolution moved by the Hon'ble Chief Minister.

శ్రీ కె.జానారెడ్డి (నాగార్జునసాగర్)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున నేను సమర్థిస్తున్నాను. ఈ అంశంపై పరస్పరం ఆవేశంగా, ఆందోళనగా మాట్లాడాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. గౌరవనీయులైన ఎన్.టి.రామారావు గారు తెలుగు ప్రజలందరిచే గౌరవాన్ని పొందిన వారు. వారిని తక్కువ చేయాలని కానీ, వేరుగా చూడాలనే ఉద్దేశం లేదు. రాజీవ్‌గాంధీ గారు దేశ ప్రధాన మంత్రిగానే కాకుండా, దేశంలో బలిదానమైన మహావ్యక్తి. ఆనాడు ఆ ప్రభుత్వం విమానాశ్రయానికి ఆ మహా నాయకుని పేరు పెట్టిన తరువాత దేశీయంగా, అంతర్జాతీయంగా అందరికీ అర్థమైన పరిస్థితుల్లో దేశ ప్రజలు కానీ, అంతర్జాతీయంగా మన రాష్ట్రంపైన, మన దేశంపైన అపోహలు కలిగే అవకాశం ఉన్నది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బేధాభిప్రాయాలు మరియు భావోద్వేగాలకు దారితీస్తాయి.

1.15 ము. ఆ విధమైన పరిస్థితి కొనసాగితే సామరస్య వాతావరణం చెడిపోయే ప్రమాదం ఉంటుంది. ఇప్పుడే నేను విన్నాను. కొంతమంది ఎంపీలు విమానాశ్రయం దగ్గర ధర్నాకు దిగారు. వి. హనుమంతరావు అండ్ అథర్స్ ధర్నా చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉన్నారు. అందువల్ల ఈ విషయమై ఎక్కువ చర్చించకుండా ఉన్నటువంటి స్థితిని కొనసాగించడం మంచిదని నేను ఏకీభవిస్తున్నాను. ఇదే సందర్భంలో ఒక ప్రధానాంశం ఏమిటంటే, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం గౌరవం ఇవ్వవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వానికి నిర్ణయాధికారం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభిప్రాయం అడగాలి. ఆ విధంగా వారికి గౌరవం ఇస్తే బాగుంటుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అందుకని ఉన్న స్థితిని కొనసాగించాలని, ఆందోళనకు గురి చెయ్యరాదని, తక్షణమే ఈ విషయమై కేంద్రప్రభుత్వం పునరాలోచించాలని ఈ తీర్మానాన్ని మనం కేంద్రప్రభుత్వానికి పంపి, యథాస్థితిని కొనసాగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. దయాకర్‌రావు : అధ్యక్షా, గతంలో డొమెస్టిక్ టెర్మినల్‌కు ఎన్‌టిఆర్ పేరు ఉన్న దాన్ని గత ప్రభుత్వం కావాలని మార్చేసింది. అంతర్జాతీయ విభాగానికి రాజీవ్ గాంధీ గారి పేరు ఉంది. ఇతర రాష్ట్రాలలో జాతీయ, అంతర్జాతీయ విభాగాలకు వేరు వేరు పేర్లున్నాయి. రెండింటికీ ఒకే పేరు ఉండాలని లేదు. రాజీవ్‌గాంధీ గారి పేరు తీసి ఎన్‌టిఆర్ గారి పేరు పెట్టడం జరిగిందని కొంతమంది చెప్పారు. అది అబద్ధం. అంతర్జాతీయ విభాగానికి రాజీవ్‌గాంధీ గారి పేరే ఉంది. వారంటే అందరికీ గౌరవం. దానిని ఎవరూ కాదనడం లేదు. ఎన్‌టిఆర్ గారంటే కూడా అందరికీ గౌరవమే. ఎన్‌టిఆర్ పేరు పెట్టడానికి జానారెడ్డి గారు, జీవన్‌రెడ్డి గారు వ్యతిరేకించకపోవచ్చు అనుకున్నాను కాని అందరూ ఎట్లా వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడం లేదు. ఎన్‌టి రామారావు గారు వేరే రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి, రాజీవ్ గాంధీ గారు కూడా వేరే రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తే రాజీవ్ గాంధీ గారంటే అందరికీ గౌరవం. ఎన్‌టిఆర్ అంటే గౌరవమని ముఖ్యమంత్రి గారు కూడా పదే పదే చెప్పారు. నిన్న వారి ఉపన్యాసంలో ఎన్‌టిఆర్ గారిని పొగిడారు. ఒకసారి తెలుసుకోండి. ఇద్దరూ ఇతర రాష్ట్రాల వారే కాబట్టి, తీసేస్తే ఇద్దరి పేర్లను తీసెయ్యండని ముఖ్యమంత్రి గారిని నేను రిక్వస్ట్ చేస్తున్నాను. ఆ విధంగా తీర్మానంలో సవరణ చెయ్యండి. ప్రతి విషయంలో కేంద్రాన్ని, ప్రధానమంత్రిని తిట్టిపోస్తున్నారు. కేంద్ర వ్యతిరేక తీర్మానాలను పంపిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రతి దానికి తగాదా పెట్టుకునే ప్రయత్నం చేయకండి. మీరు మార్చదలచుకుంటే, ఇతర రాష్ట్రాల వారని మీకు అభిప్రాయముంటే, ఆ విధంగా మీకు సెంటిమెంట్ ఉంటే, మన రాష్ట్రానికి సంబంధించిన ప్రముఖుల పేర్లు సూచించండి, మేము తీర్మానాన్ని బలపరుస్తాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన అంశం. అందరం కూడా సంయమనంతో దీనిపై చర్చలో పాల్గొనాలి. తెలంగాణా సెంటిమెంట్‌తో కూడిన విషయం కాబట్టి సంయమనంతో చర్చ జరుపవలసిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో ఉన్నటువంటి ఎయిర్‌పోర్ట్‌కు ఎన్‌టిఆర్ గారి పేరును పెట్టారు. గతంలో వాజ్‌పాయ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కొత్త ఎయిర్‌పోర్ట్‌ని నిర్మించాలని ల్యాండ్ అక్విజిషన్ చేసి ఎయిర్‌పోర్ట్‌కి పూర్తి స్థాయిలో అనుమతులు ఇచ్చారు. రాజశేఖర రెడ్డి గారు వచ్చాకా ఆ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయ్యింది. హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కి ఎన్‌టిఆర్ పేరు తీసి రాజీవ్‌గాంధీ గారి పేరు పెట్టడం జరిగింది. మన ముఖ్యమంత్రి గారు ఎన్‌టిఆర్ పెట్టిన పార్టీ ద్వారానే రాజకీయాలలోకి వచ్చారు, ఆయన రాజకీయ నాయకత్వం పెరిగింది. జానారెడ్డి గారు ఆయన పెట్టినటువంటి పార్టీలోనే చేరి, అనేక మంత్రి పదవులు తీసుకున్నారు. జీవన్‌రెడ్డి

గారు కూడా ఆయన పెట్టిన పార్టీ నుండే రాజకీయాలకు వచ్చారు. ఈరోజు మీరు కూడా ఎన్‌టిఆర్ పార్టీ నుండే వచ్చి పైకి వచ్చారు. చాలా మంది మంత్రులు, ఎంఎల్‌ఏలు కూడా ఆ విధంగానే వచ్చారు. ఆ రోజు పేరు ఎందుకు మార్చారో కాని చాలా దురదృష్టం అధ్యక్షా. మా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు హౌసింగ్ స్కీమ్‌కి వాంబే అన్న పేరును పెట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వాల్మీకి ఎందుకు, అంబేద్కర్ ఎందుకు, ఆ పేర్లు బాగాలేవని ఆ స్కీమ్‌కి నెహ్రూ పేరు పెట్టారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరాసాగర్, రాజీవ్ రహదారి, ఇందిర జల ప్రభ, రాజీవ్ యువ కిరణాలు అని అన్ని పథకాలకు ఆ పేర్లను పెట్టడం జరిగింది. కొమరం భీం కిరణాలు అని పేరు పెట్టొచ్చు కదా. ఢిల్లీలో ఇందిరా గాంధీ, హైదరాబాద్‌లో రాజీవ్ గాంధీ పేర్లు పెట్టారు. దేశం కోసం పోరాటం చేసిన అనేక మహనీయుల పేర్లను మరచిపోయారు. ఎన్‌డిఏ పాలన ఉన్నప్పుడు వివిధ ప్రాంతాలలోని ఎయిర్‌పోర్టులకు ప్రముఖుల పేర్లను పెట్టడం జరిగిందని నేను గర్వంగా చెబుతున్నాను. చెన్నై ఎయిర్‌పోర్ట్‌కి అన్నాదొరై పేరు, ముంబై ఎయిపోర్ట్‌కు ఛత్రపతి శివాజి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అని, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి సర్దార్‌పటేల్ ఎయిర్‌పోర్ట్ అని, పాట్నా ఎయిర్‌పోర్ట్‌కి జయప్రకాశ్ నారాయణ్ ఎయిర్‌పోర్ట్ అని, లక్నో ఎయిర్‌పోర్ట్‌కి చౌదరీ చరణ్‌సింగ్ ఎయిర్‌పోర్ట్ అని పేర్లు పెట్టడం జరిగింది. అప్పుడు సమైక్య రాష్ట్రంలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి, ఎన్‌టిఆర్ గారిని గుర్తించాము కాబట్టి ఆయన పేరును పెట్టడం జరిగింది. ఈ విషయమై కేబినెట్‌లో చర్చకు రాలేదు. ప్రధాన మంత్రి దృష్టికి వచ్చిందో రాలేదో నాకు తెలియదు ఎందుకంటే ఆయన నిన్ననే వచ్చారు. ఈ తీర్మానానికి సంబంధించి కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉంది. ఈ దేశంలో ఒక కుటుంబానికి సంబంధించిన వారి పేర్లు సుమారు 1500 పథకాలకు ఉన్నాయి. రానున్న రోజులలో, ఆ పేర్లను మార్చవలసి వస్తే బరాబర్‌గా మా ప్రభుత్వం మారుస్తుంది. ఆయా ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తాము, ఆ ఏరియా సెంటిమెంట్‌ను అర్థం చేసుకొని పేరు పెట్టాలి. విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి ఎయిర్‌పోర్టులకు ఎన్‌టిఆర్ గారి పేరు పెట్టవచ్చు. మనం మన ప్రాంతానికి సంబంధించిన పేర్లు పెట్టుకుంటే బాగుంటుంది. దీని గురించి మా పార్టీ తరఫున మేము కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం నుండి ముఖ్యంగా పి.వి. నరసింహారావు గారి పేరు పెట్టుకోవచ్చు. రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత వివిధ పథకాలకు ఒకే కుటుంబంలో ఉన్న వారి పేర్లను పెట్టడం జరిగింది. మన ప్రభుత్వం వచ్చింది. మనకు సెంటిమెంట్ ఉంది కాబట్టి తప్పకుండా మన రాష్ట్రానికి సంబంధించిన పి.వి. నరసింహారావు గారి పేరును ఒక టెర్మినల్‌కి, ఇంకొక టెర్మినల్‌కి కొమరం భీం పేరును పెడితే బాగుంటుంది. ఆ దిశగా అందరూ ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని మార్చవలసిన అవసరం ఉంది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం తప్పు చేసింది. ఆ తప్పుని సరిదిద్దవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం పై ఉంది, మన మీద ఉంది. ఎన్‌టిఆర్ పేరు తీసి రాజీవ్‌గాంధీ గారి పేరును పెట్టడం జరిగింది. ఆ తప్పును సరిదిద్దవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉంది. ఈ అసెంబ్లీపై ఉంది. అందరం ఆలోచన చేసి, మనం ఈ పేరును ప్రతిపాదన చేద్దాం. ఎప్పుడూ లేని ప్రాంతీయ అభిమానం వీళ్లకి కొత్తగా వచ్చింది. ఖచ్చితంగా రాజీవ్‌గాంధీ గారి పేరును మార్చడం సరైనదే అని భావిస్తున్నాను. ఈ ప్రభుత్వంతో చర్చించి, అవసరమైతే అందరం కలసి ప్రధానమంత్రితో మాట్లాడదామని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా పార్టీ తెలంగాణా ప్రజల ఆంకాక్షలను, సెంటిమెంట్‌ను గౌరవిస్తాం. ఆ విషయంలో మా పార్టీ పూర్తి సహాయసహకారాలను అందిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు పేపర్ వార్తలు తీసుకొని వెళ్లొద్దని మన ఆలోచన . ఫుల్‌ఫ్లెడ్జెడ్ ఆర్డర్స్ వచ్చాయి. నేను వారికి పంపిస్తాను. దీనిని వివాదాస్పదం చేయకుండా యథాతథస్థితిని కొనసాగించాలని మనవి చేస్తున్నాను. కిషన్‌రెడ్డి గారు ఒక ప్రతిపాదన చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఈ విధంగా చేశాం అన్నారు. తెలంగాణా ప్రాంత సెంటిమెంట్‌ని గౌరవిస్తాం, ఆ ప్రాంత ప్రముఖుల పేర్లను పెట్టుకుందామనుకుంటే అందరం కలసి వెళ్లి మాట్లాడదాం. ఇప్పుడు యథాతథస్థితిని కొనసాగించాలి. పేరు మారుస్తూ, పేరు సూచిస్తూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్డర్ ఇచ్చింది.

1.15 మ. కాబట్టి ఆ పేరు తీర్మానంలో చెప్పవలసి వస్తుంది. ప్రభుత్వ ఉత్తర్వులలో స్పెసిఫిక్‌గా ఫలానా పేరు పెడుతున్నామని వచ్చింది కాబట్టి మాకు ఆ పేరు వద్దు, యథాతథంగా కొనసాగించండి, మమ్మల్ని సంప్రదించండి అనేదే తీర్మానం యొక్క స్పిరిట్. రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించకుండా చేశారనే అభ్యంతరాన్ని కూడా వ్యక్తం చేశాం. చివరి లైన్‌లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం తప్ప అనవసరంగా దయాకర్ రావు గారు ఆరోపించినట్లు ఘర్షణ వైఖరిని తీసుకోలేదు. మేం అభ్యంతరం వ్యక్తం చేస్తూ విచారాన్ని వ్యక్తం చేశామని చెప్పాం. The House is requesting the

Government of India but not confronting. కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లుగా ఉన్నది తప్ప పోరాటం చేస్తున్నట్లుగా లేదు. కాబట్టి దయచేసి దీనిని ఇంకా వివాదం చేయొద్దు. కేంద్ర ప్రభుత్వంతో మనందరం కలిసి మాట్లాడదాం.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, I thank you very much for giving me another opportunity to speak on the same subject. To be very brief, I on behalf of my political party had already spoken on this subject. As the Chair has given me mike once again and I had to abide by the order given by the Chair, I would say that on behalf of my party, we support the resolution that is being moved by the Hon'ble Chief Minister, Mr. K.C.R. saheb.

اور اس کے ساتھ ہی ساتھ میں یہ بھی ضرور کہنا چاہوں گا کہ اگر حکومت ہند کی جانب سے اس فیصلہ کو واپس لیا جاتا ہے اور ریاست تلنگانہ کو تجویز پیش کرنے کے لئے یا نئے ناموں کو propose کرنے کا موقع دیا جاتا ہے تو اس وقت ضرور ساری سیاسی جماعتوں کی میٹنگ بلائی جائے اور ساری سیاسی جماعتوں کو اعتماد میں لے کر اگر جو بھی تجویز متفق ہوگی تو بھیجی جائے۔ تو میں پھر سے یہ بات on record لانا چاہتا ہوں اور یہ کہنا چاہتا ہوں کہ ہماری پارٹی کا اب سے نہیں بلکہ ابتدا سے ہی سے یہ مطالبہ رہا جب آندھرا پردیش کے ایوان میں بحث ہوئی تھی کہ NTR صاحب کا نام رکھیں یا راجیو گاندھی صاحب کا نام رکھیں تو ہم نے کہا تھا کہ نہ راجیو گاندھی صاحب کا نام رکھیں نہ NTR صاحب کا نام رکھیں۔ یہ زمین حضرت بابا شرف الدین صاحبؒ پہاڑی شریف کی درگاہ کی ہے۔ ان حضرت کے نام سے ہی رکھو۔ یہ زیادہ بہتر ہوگا۔ تو ابھی بھی ہمارا یہی مطالبہ ہے۔ ہم یہی کہیں گے کہ اگر کوئی تجویز آتی ہے تو جس کی زمین ہے ۔۔۔ جیسا کہ اردو میں بولتے ہیں کہ کسی کی دوکان ہے، کسی کے نام کی فاتحہ دی جارہی ہے۔ یہاں پر یہی ہوگیا ہے۔ یہ زمین کس کی ہے؟ اس کو "مٹھائی کی دوکان پر نانا کی فاتحہ" کہتے ہیں۔ ویسے ہی یہ زمین کس کی ہے؟ 3,000 ایکڑ زمین وقف کی زمین ہے اور ایسا نہیں ہے کہ یہ matter sub judice بھی ہے، کورٹ میں چل رہا ہے۔ حضرت بابا شرف الدین صاحبؒ پہاڑی شریف کی 3,000 ایکڑ زمین دے دی گئی اور جس کی زمین دے دی گئی ان کو بھلا دیا گیا، ان کو فراموش کردیا گیا اور ان کا نام لینا بھی نہیں چاہتے۔ تو میں کہوں گا کہ آپ اس پر بھی غور کریں۔ اور دوسرا سوال پی وی نرسمہا راؤ صاحب کے نام کا، تو میں یہ بھی کہوں گا کہ ہماری پارٹی کو شدید اعتراض ہے پی وی نرسمہا راؤ صاحب کے نام سے۔ اگر اس ایئرپورٹ کا یہ نام رکھا جائے تو ہماری پارٹی اس کو منظور نہیں کرے گی، ہم اس نام سے اعتراض کرتے ہیں۔ یہ ہماری پارٹی کا موقف ہے، اور یہ resolution move کیا گیا ہے، ہم اس resolution کی پوری تائید کرتے ہیں۔ شکریہ۔

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సి.పి.ఐ(ఎం) పార్టీ నుంచి సంపూర్ణంగా బలపరుస్తున్నాం. ఎన్.టి.రామారావు గారు ముఖ్యమైన నాయకుడే కానీ ఇప్పుడున్న పరిస్థితులలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు పేరును యథాతథంగా కొనసాగించాలి. ఎందుకంటే రాజీవ్‌గాంధీ గారు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. లేదంటే మార్చవలసి వస్తే మనందరం ఏకగ్రీవంగా ఆలోచించి నిర్ణయం తీసుకొని మణ్యం వీరుడు కొమరం భీమ్ పేరు పెడితే తెలంగాణలోని పది జిల్లాల ఆదివాసీలు వారి పేరును స్మరించుకుంటారు. దేశ విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు కూడా హైదరాబాదు వచ్చి ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు వారి పేరును స్మరించుకుంటారు.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట)ః అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, వై.ఎస్.ఆర్.సి.పి తరఫున ఒక చిన్న సూచన చేస్తున్నాను. పెద్దలు కిషన్ రెడ్డి గారు మన దేశంలోని అనేక ఎయిర్‌పోర్టుల విషయంలో అనేక మంది మహానుభావుల పేర్లు పెట్టారని చెప్పారు. వివిధ పార్టీల నుంచి గతంలో వివిధ మహానుభావుల పేర్లను పెట్టాలని సూచించారు. కానీ ఆ పేర్లను పెడితే అభ్యంతరాలు కూడా వచ్చే పరిస్థితులున్నాయి. మాజీ ప్రధానమంత్రి గారి పేరు పెడదామంటే కూడా కొంత మంది ఒప్పుకునే పరిస్థితులలో లేరు. అన్ని రాజకీయ పక్షాలకు చెందిన సభ్యులు మాట్లాడేటప్పుడు ఎక్కువగా గిరిజనుల గురించి చెబుతారు, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కొన్ని పేర్లను చెబుతూ అందులో కొమరం భీమ్ గారి పేరును కూడా చెప్పారు. కచ్చితంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు పేరు మార్చాల్సి వస్తే కొమరం భీమ్ గారి పేరును పెట్టాలని సి.పి.యం సోదరులు, బి.జె.పి సోదరులు అదే విధంగా మిగతా సోదరులు కూడా సహకరించాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ సభ్యులు కూడా కొమరం భీమ్ పేరును పెట్టడానికి ఒప్పుకుంటున్నారు, ఒక జిల్లాకు గాని, ఒక గార్డెన్‌కు గాని మా గిరిజనుల పేరు లేదు కాబట్టి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కొమరం భీమ్ పేరును పెట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ః అధ్యక్షా, రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చకుండా యథాతథంగా ఉంచాలని గౌరవ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సి.పి.ఐ పార్టీ తరఫున బలపరుస్తున్నాం. ఇదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వానికి కూడా ఒక మనవి చేస్తున్నదేమిటంటే రెండు రాష్ట్రాలు విడిపోయిన తరవాత అనేక అంశాలలో అనేక వివాదాలున్న సమయంలో ఇటువంటి నిర్ణయాలు చేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వం సంప్రదించి ఉండవలసింది. ఎందుకంటే, గౌరవ ప్రధానమంత్రి గారు అనేకమార్లు మీడియా ప్రసారాలలో మాట్లాడేటప్పుడు నా పరిపాలన డెమోక్రటిక్‌గా సాగిస్తాను, రాష్ట్రాల హక్కులను కాలరాయకుండా వారందరినీ కలుపుకుపోయి వారిచ్చే సలహాలు, సూచనలతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెబుతుంటారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టు పేరును మార్చేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కనీసం సంప్రదించకపోవడం బాధాకరం. రానున్న రోజులలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి మార్పులు, చేర్పులు చేయదల్చుకుంటే రాష్ట్ర ప్రభుత్వం యొక్క అవసరాలను, అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలి తప్ప ఇప్పుడున్న పరిస్థితులలో రెండు రాష్ట్రాలలో అనేకమైన వివాదాలున్న సమయంలో కవ్వింపు చర్యలకు పాల్పడినట్లుగా ఉన్నది. ఎయిర్‌పోర్టు పేరును మార్చి రెండు రాష్ట్రాల మధ్యన చిచ్చు పెట్టడం సరైన పద్ధతి కాదు. దీని గురించి కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచన చేసి రాష్ట్రప్రభుత్వంతో సంప్రదింపులు చేయాల్సి ఉన్నది. నిజంగా ఎయిర్‌పోర్టు పేరును మార్చవలసి వస్తే రాష్ట్ర ప్రభుత్వం అన్ని పక్షాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేయాల్సి ఉంటుంది.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంలో మా గౌరవ సభ్యులు రెండు, మూడు సవరణలు కోరడానికి కారణం తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించడానికి, శ్రీకారం చుట్టడానికి మంచి అవకాశం వచ్చింది. మహనీయులు పి.వి.నరసింహారావు, కొమరం భీమ్ వంటి ఇంకా అనేక మంది ఈ తెలంగాణ గడ్డ మీద పుట్టినవారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించారు కాబట్టి వారి పేర్లను తీర్మానంలో పొందుపర్చాలని మేం కోరాం. దానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం వల్ల మేం ప్రొటెస్ట్ చేస్తూ నిరసన తెలియజేస్తున్నాం.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి) (మైకు లేకుండా )ః అధ్యక్షా, మా పార్టీ తరపున మేం కూడా తీర్మానానికి సవరణలు ప్రతిపాదించాం కాబట్టి నిరసన వ్యక్తపర్చడానికి అవకాశమివ్వండి.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: Resolution moved. The question is:

"హైదరాబాదులోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అంతర్భాగంగా ఉన్న డొమెస్టిక్ విమానాశ్రయాన్ని పేరుచేస్తూ యన్.టి రామారావు పేరు పెట్టడం పట్ల తెలంగాణ శాసనసభ విచారం వ్యక్తపరుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ముందు ఈ ప్రతిపాదన వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వంతో కనీసం సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడం పట్ల ఈ శాసనసభ అభ్యంతరాన్ని వ్యక్తపరుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకొని యధాతథ స్థితిని కొనసాగించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ శాసనసభ తీర్మానిస్తున్నది ."

(PAUSE)

The Resolution was adopted unanimously.

(At this juncture, Dr. K. Laxman and Sri S. Venkata Veeraiah exressed protest for adopting the Resolution unanimously)

MR. SPEAKER: Now, I will take up the Calling Attention left over from yesterday.

(INTERRUPTION)

Now, the House is adjourned to meet at 10.00 a.m., on Monday, the 24th November, 2014

(Then the House adjourned at 1.29 p.m., to meet again at 10.00 a.m., on Monday, the 24th November, 2014)

**"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."**